క్లుప్తంగా

25 కొత్త పింఛన్లు పంపిణీ

ప్రొద్దుటూరు : స్థానిక శ్రీనివాసనగర్‌లోని 10వ సచివాలయంలో శనివారం నూతనంగా 25 మందికి మంజూరయిన పింఛన్లను 9వ వార్డు కౌన్సిలర్ సత్యం పంపిణీ చేశారు. కార్యక్రమంలో వార్డు ఎడ్యుకేషన్ సెక్రటరీ రవి, సచివాలయ కన్వీనర్ శీను, వలంటీర్లు పాల్గొన్నారు.

రేపు భూమిపూజ

చాపాడు : మండలంలోని ముఖ్య పుణ్యక్షేత్రమైన అల్లాడుపల్లె శ్రీ వీరభద్ర స్వామి సన్నిధిలోని సోమవారం విశ్వ బ్రాహ్మణ అన్నదాన సత్రం నిర్మాణం కోసం భూమిపూజ నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బ్రహ్మంగారిమఠం కాబోయే పీఠాధిపతులు బ్రహ్మశ్రీ వెంకటాద్రి స్వామి, ఈశ్వరీదేవి మఠం మఠాధిపతులు వీరశివ కుమార స్వామి హాజరుకానున్నట్లు అన్న సత్ర నిర్మాణ కమిటీ సభ్యులు తెలిపారు.

కమనీయం.. శ్రీనివాసుని కల్యాణం

బద్వేలు అర్బన్ : స్థానిక నెల్లూరు రోడ్డులోని కొండావధూత ఆశ్రమం, గోవిందయ్య మఠం ఆవరణలోని శ్రీదేవి, భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిజశ్రావణ మాసం శనివారం సందర్భంగా నిర్వహించిన శ్రీదేవి, భూదేవి, వేంకటేశ్వరస్వామిల కల్యాణం కమనీయంగా సాగింది. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. కార్యక్రమ నిర్వాహకులు తోడేటి గంగయ్య ఆధ్వర్యంలో మధ్యాహ్నం అన్నదానం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

7న ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణజన్మాష్టమి

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ క్రీడామైదానంలో ఈ నెల 7న ఇస్కాన్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలను నిర్వహించనున్నట్లు ఇస్కాన్ ప్రతినిధులు తెలిపారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో వేడుకల పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం సాయంత్రం 7.30 గంటలకు భగవద్గీత ప్రవచనాలు, శ్రీకృష్ణ, బలరాములకు అభిషేకాలు, రాత్రి 11 గంటలకు మహాహారతి తదితర పూజాకార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. భగవద్గీత పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందచేస్తామని తెలిపారు. ఇస్కాన్ ప్రతినిధులు వాల్మీకి మునిదాస్, నిరంజన్ గోవిందదాస్, అశోక్, యశ్వంత్ పాల్గొన్నారు.

ఒంటె వాహనంపై ఊరేగిన సంజీవరాయుడు



వెల్లాలలో సంజీవరాయస్వామిని ఒంటె వాహనంపై ఊరేగింపుస్తున్న భక్తులు

రాజుపాళెం : శ్రావణ మాసం మూడో శనివారం కావడంతో ప్రముఖ పుణ్యక్షేత్రమైన వెల్లాల గ్రామంలో శ్రీచెన్నకేశవ, సంజీవరాయస్వామి ఆలయాల్లో శనివారం సాయంత్రం ఒంటె వాహనంపై సంజీవరాయుడిని వైభవంగా ఊరేగించారు. భక్తులకు అన్నదానం చేశారు. సాయంత్రం ఆలయ ఆవరణలో సంజీవరాయస్వామి ఉత్సవ మూర్తిని ప్రత్యేకంగా అలంకరించి ఒంటె వాహనంపై వైభవంగా ఊరేగించారు. ఈఓ బీవీ నరసయ్య, సీనియర్ అసిస్టెంట్ రామ్మోహన్, భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా ఆరాధనా మహోత్సవాలు

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక వసంతపేటలోని శ్రీ రాఘవేంద్రస్వామి ఆలయంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న స్వామి ఆరాధనా మహోత్సవాలు శనివారం ముగిశాయి. వేకువజామున రాఘవేంద్రస్వామి బృందావనానికి, శ్రీకృష్ణుని విగ్రహానికి విశేష అభిషేకాలు, అర్చనలు చేసి ప్రత్యేకంగా అలంకరించారు. ఉత్సవాల ముగింపు సందర్భంగా ఘనంగా రథోత్సవాన్ని నిర్వహించారు.

ఘనంగా కొండగోపాల స్వామికి పూజలు

అట్లూరు : కొండగోపాలస్వామి ఆలయం శనివారం భక్తుల గోవిందనామస్మరణలతో మార్మోగింది. శ్రావణమాస మూడవ శనివారం వేకువ జామునుంచే భక్తులు కొండ గోపాలస్వామి ఆలయానికి చేరుకున్నారు. వచ్చిన భక్తులు స్నానపు గుండంలో స్నానమాచరించి తలనీలాలు సమర్పించి స్వామివారి దర్శనానికి బారులు తీరారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు

గోపవరం : మండలంలోని వల్లెరవారిపల్లెలో కొలువైన స్వయంభు లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రావణమాసం మూడవ శనివారం సంకటహర చతుర్థి సందర్భంగా వేకువజాము నుండి స్వామి వారికి ప్రత్యేక అభిషేకం, పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మొక్కజొన్న కంకులతో ప్రత్యేక అలంకరణలో స్వామివారు దర్శనమిచ్చారు. భక్తులకు ఆలయ పూజారి పెంచలయ్యస్వామి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు.

మరపురాని మహానేత వైఎస్సార్



మైదుకూరు: మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి



పోరుమామిళ్లలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ, నాయకులు



రాజుపాళెం: కొర్రపాడులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న సూర్యనారాయణ రెడ్డి



ప్రొద్దుటూరు: వైఎస్సార్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న కాలేజి ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కేవీ రమణయ్య, అధ్యాపకులు



విద్య ఉపకరణాల కిట్లు అందుకున్న విద్యార్థులతో రాచమల్లు రవిశంకర్‌రెడ్డి



దువ్వూరులో.. వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళి



చాపాడులో వైఎస్ విగ్రహం వద్ద నినాదాలు చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కాశినాయన : ఆనంవారిపల్లెలో వైఎస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు, అభిమానులు



బద్వేలు : ఎన్జీవోకాలనీ వద్ద వైఎస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ప్రొద్దుటూరు కల్చరల్ : వైఎస్సార్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్సీ రమేష్ యాదవ్



అట్లూరు క్రాస్‌రోడ్‌లోని విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



కలసపాడులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



బి.మఠం : లింగాలదిన్నెపల్లె దగ్గర వైఎస్సార్ విగ్రహానికి నివాళి అర్పించిన నాయకులు



బి.కోడూరులో వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



గోపవరం : బ్రాహ్మణపల్లెలో వైఎస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ప్రొద్దుటూరు : వైఎస్ఆర్ మరిచిపోలేని, మరుపురాని గొప్ప నాయకుడని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని శనివారం మైదుకూరు రోడ్డులోని వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ తెలుగు భాష మాట్లాడే ప్రతి ఒక్కరూ తన జీవితాంతం వైఎస్‌ను గుర్తుంచుకుంటారన్నారు. తెలుగు భాషను ఎలా ప్రేమిస్తాడో వైఎస్‌ను కూడా అదే స్థాయిలో స్మరించుకుంటున్నారని అన్నారు. ఇందుకు కారణం ఆయన సగటు మనిషి జీవితాన్ని సంపూర్ణంగా అధ్యయనం చేశారన్నారు. పేదలకు సంక్షేమ పాలన అందజేసి ప్రత్యేక ముద్రను ఏర్పరచుకున్నారన్నారు. ప్రజల కోసం పాలనలో ఎన్నో సంస్కరణలు తెచ్చి సంక్షేమ పథకాల అమలులో ముద్ర వేశాడన్నారు. ఆరోగ్యశ్రీ, 108 అంబులెన్స్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ లాంటి పథకాలు ప్రజలు మరిచిపోలేనివని తెలిపారు. రైతుల కోసం ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేశారన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పుట్టుకకు, అధికారానికి అన్నిటికీ ఆయనే కారణమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు, ఆప్కాబ్ చైర్‌పర్సన్ మల్లేల ఝాన్సీరాణి, అటవీ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ సానపురెడ్డి ప్రతాప్‌రెడ్డి, పూసల కార్పొరేషన్ డైరెక్టర్ తుపాకుల వెంకటరమణ, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు కామిశెట్టి బాబు, మండల కన్వీనర్ మార్తల ఓబుళ రెడ్డి, రాజుపాళెం ఇన్‌చార్జి ఎంపీపీ నారాయణరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాజారాంరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి పగిడాల దస్తగిరి, రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి, ఆర్‌పీసీఏ మెంబర్ కాకర్ల నాగశేషారెడ్డి, నగర కార్పొరేషన్ డైరెక్టర్ ఉప్పర మురళి, మాధవరెడ్డి, కౌన్సిలర్లు వరికూటి ఓబుళరెడ్డి, కమాల్, రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పస్నీటి కాశయ్య, కొవ్వూరు రమేష్‌రెడ్డి, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడు మారుతి ప్రసాద్, అగస్త్యేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ కొత్తమిద్దె రఘురామిరెడ్డి, కోఆపరేటివ్ స్టోర్స్ అధ్యక్షురాలు గజ్జల కళావతి, మాజీ సర్పంచ్ దేవీ ప్రసాదరెడ్డి, హౌస్ బిల్డింగ్ సొసైటీ చైర్మన్ ద్వార్శల భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో..

మున్సిపల్ కార్యాలయంలోని వైఎస్ విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు పూలమాల వేసి నివాళి అర్పించారు. వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు కామిశెట్టి బాబు, కౌన్సిలర్ కమాల్, వార్డు ఇన్‌చార్జిలు పోసా భాస్కర్, నూరి, తేజ, బాల తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌కు ఘన నివాళి

స్థానిక వైఎస్సార్ ఇంజనీరింగ్ కాలేజీలో శనివారం వైఎస్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. కాలేజి ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కేవీ రమణయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మహోన్నత వ్యక్తి వైఎస్సార్

ప్రొద్దుటూరు కల్చరల్ : మహోన్నత వ్యక్తి వైఎస్ అని ఎమ్మెల్సీ ఆర్.రమేష్‌యాదవ్ పేర్కొన్నారు. శనివారం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన వైఎస్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు కల్లూరు ప్రసాదరెడ్డి, దుగ్గిరెడ్డి రఘునాథరెడ్డి, రమణ, సాధు ప్రసాద్, ప్రేమ్, జగదీశ్, శ్రీను, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

రాజుపాళెం : వైఎస్ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కులమతాలకు అతీతంగా అన్ని వర్గాలకు సేవలందించారని మార్కెట్ యార్డు మాజీ వైస్ చైర్మన్, కొర్రపాడు వైఎస్సార్‌సీపీ నాయకుడు దొంతిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా శనివారం కొర్రపాడులోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేశారు.

మరణం లేని మహానేత డాక్టర్ వైఎస్సార్

ప్రొద్దుటూరు క్రైం : స్థానిక నాగార్జున ఫ్యాన్స్ కార్యాలయంలో శనివారం వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అక్కినేని నాగార్జున ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షుడు నల్లం రవిశంకర్, అక్కినేని అభిమానులు రాంప్రసాద్, సాధక్, జయచంద్ర తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలోని వైఎస్ విగ్రహానికి ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి పీఎండీ నజీర్ పూల వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ నాయకులు ఉదుద్‌ఖాన్, సైమన్, భాస్కర్, చంద్రకుమార్ పాల్గొన్నారు.

తెలుగు వారు మరిచిపోలేని మహానేత వైఎస్

మైదుకూరు: రెండు రాష్ట్రాల్లోని తెలుగు వారు ఎన్నటికీ మరచిపోని చిరస్మరణీయుడు వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి అన్నారు. శనివారం దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్వహించారు. వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ ముఖ్యమంత్రి అయ్యాక జలయజ్ఞం పేరుతో తెలుగు గంగ, గాలేరు -నగరితోపాటు తెలంగాణలోని సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేసి లక్షలాది ఎకరాలకు సాగునీటిని అందించారని తెలిపారు. ఇచ్చిన హామీ మేరకు 7 గంటలు నిరంతరాయంగా రైతులకు ఉచిత విద్యుత్‌ను అందించారని చెప్పారు. తండ్రిని మించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పుడు 9 గంటల పాటు ఉచిత విద్యుత్ ఇస్తున్నారని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ ప్రభుత్వ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, మైదుకూరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమన్నారాయణరెడ్డి, సీనియర్ నాయకుడు ఏవీ సుబ్బారెడ్డి, పట్టణ అధ్యక్షుడు కేవీ లింగన్న, సింగిల్ విండో చైర్మన్ మూలే సుధాకర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మహబూబ్ షరీఫ్, కోఆప్షన్ సభ్యుడు ట్రాక్టర్ గౌస్, జిల్లా కార్యవర్గ సభ్యుడు రవి, గోశెట్టి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ వర్ధంతి వేడుకల్లో రాచమల్లు వితరణ

దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకుడు రాచమల్లు రవిశంకర్ రెడ్డి లెక్కలవారిపల్లె జెడ్పీ హైస్కూల్‌లో రూ.1.50 లక్షలతో శుద్ధి నీటి పథకాన్ని (ఆర్‌ఓ ప్లాంట్) వితరణ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లెక్కల శివప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీ వెంకటలక్షుమ్మ, లెక్కల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా మైదుకూరు పట్టణంలోని ఇందిరమ్మ కాలనీ ప్రాథమిక పాఠశాలలోని 120 మంది విద్యార్థులకు పుస్తకాలు, పలకలు, పెన్సిళ్లు, పెన్నులు తదితర విద్య ఉపకరణాల కిట్లను రాచమల్లు అందించారు.

జోహార్ వైఎస్సార్..

చాపాడు : మండల కేంద్రమైన చాపాడులో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ రాజశేఖర్‌రెడ్డి, మండల అధ్యక్షులు తెలిదేల లక్షుమయ్య ఆధ్వర్యంలో నాలుగు రోడ్ల కూడలిలోని వైఎస్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇదే అన్నవరం గ్రామంలో గ్రామ సచివాలయ మండల కన్వీనర్ రామోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో పడమర అనంతపురం గ్రామంలో సీవీ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గ్రామాల్లోని వైఎస్ విగ్రహాల వద్ద పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కిషోర్‌కుమార్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ మహేష్ యాదవ్, కేతవరం జయరాజు, రామచంద్రారెడ్డి, రామకృష్ణారెడ్డి, ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం

ఖాజీపేట : దివంగత ముఖ్యమంత్రి డా వైఎస్సా రాజశేఖర్‌రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయం అని అందుకే ఆయన కలలు కన్న ఆశయాలను సీయం జగన్ నిరవేర్చుతున్నారని ఎమ్మెల్యే రఘురామిరెడ్డి అన్నారు. వైఎస్సార్ 14వ వర్ధంతిని పురస్కరించుకుని ఖాజీపేట పంచాయితీ లోని సుంకేశుల గ్రామంలోని వైఎస్సార్ విగ్రహానికి పార్టీ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. మైదుకూరు నియోజకవర్గ సమన్వయ కర్త శెట్టి పల్లి నాగిరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ ప్రభుత్వ సలహాదారుడు తిరిపాల్‌రెడ్డి, ఎపీఐఐసీ డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి ఎంపీపీ అబుకర్‌సిద్ధిక్, జిల్లా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు అచ్చుకట్ల కరీముల్లా, అగ్రహారం సొసైటీ అధ్యక్షుడు రాఘవరెడ్డి, మండలవైఎస్సార్ సీపీ కన్వీనర్ మురళీమోహన్‌రెడ్డి, ఉపమండలాధ్యక్షుడు చంద్రభాస్కర్‌రెడ్డి, పాల్గొన్నారు.

బి.మఠంలో..

బ్రహ్మంగారిమఠం : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్సార్ 14వ వర్ధంతిని శనివారం బి.మఠం మండల వైఎస్సార్‌సీపీ నాయకులు నిర్వహించారు. ఎంపీపీ సి.వీరనారాయణరెడ్డి ఆధ్వర్యంలో లింగాలదిన్నెపల్లె క్రాస్ రోడ్డు వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి భారీ పూలమాలతో నివాళి అర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీచేసారు. పలుగురాళ్ళపల్లె, కేశాపురందగ్గర ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు నివాళి అర్పించారు. ఎంపిటీసీలు, సర్పంచ్‌లు, వైఎస్సార్‌సీపీ మండల, గ్రామ స్థాయి నాయకులు పాల్గొన్నారు.

మహానేతకు ఘన నివాళి

బద్వేలు అర్బన్ : మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 14వ వర్ధంతి సందర్భంగా శనివారం స్థానిక గుంతపల్లె క్రాస్‌రోడ్డులోని వైఎస్ విగ్రహానికి, బైపాస్‌రోడ్డులోని వైఎస్ విగ్రహానికి, ఎన్జీవో కాలనీ వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్‌రెడ్డి, అడా చైర్మన్ సింగసాని గురుమోహన్, నగర కార్పొరేషన్ చైర్‌పర్సన్ గానుగపెంట రమణమ్మలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెలుగుగంగకాలనీలోని నిరాశ్రయుల వసతిగృహంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేసి అన్నదానం నిర్వహించారు. మండల పరిధిలోని ఆయా పంచాయతీల్లో సర్పంచ్‌ల ఆధ్వర్యంలో వైఎస్ విగ్రహాలకు ఘనంగా నివాళులర్పించారు. అలాగే మాజీ ఎమ్మెల్యే పీ.ఎం.కమలమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి బైపాస్‌రోడ్డులోని వైఎస్ విగ్రహానికి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో సివిల్‌సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ సుందర్‌రామిరెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామసుబ్బారెడ్డి, జిల్లా కార్యదర్శి యద్దారెడ్డి, పోలిరెడ్డి, గిద్దలూరు అసెంబ్లీ ఎన్నికల పరిశీలకులు బంగారుశీనయ్య, మున్సిపల్ వైస్‌చైర్మన్ గోపాలస్వామి, మార్కెట్ కమిటీ చైర్మన్ పుత్తాలక్ష్మీదేవిశ్రీరాములు, నియోజకవర్గ అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు ఓబుల్‌రెడ్డి, సత్యం, రామ్మోహన్, రామచంద్రారెడ్డి, వార్డు ఇన్‌చార్జిలు శివయ్య, శంకర్‌రెడ్డి, కేశవరెడ్డి, చెన్నకృష్ణారెడ్డి, మౌలాలి, అనిల్, షఫి, శ్రీనివాసులనాయుడు, రెడ్డెయ్య, ఆయా వార్డుల ఇన్‌చార్జిలు తదితరులు పాల్గొన్నారు.

పోరుమామిళ్లలో..

పోరుమామిళ్ల : స్థానిక పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి ఘన నివాళి అర్పించారు. అనంతరం క్లబ్ దగ్గరున్న వైఎస్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. అనంతరం పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కల్లూరి రమణారెడ్డి, జెడ్పీటీసీ ముత్యాల ప్రసాద్, వైస్ ఎంపీపీ-1 సీఎం బాషా, వైస్ ఎంపీపీ-2 చెన్ను రాజశేఖర్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజీవ్‌బాషా, సర్పంచ్ రవిప్రకాష్‌రెడ్డి, ఉపసర్పంచ్ రాళ్లపల్లె రవి, మాజీ ఉపసర్పంచ్ నరసింహులు, మండల కోఆప్షన్ మెంబర్ అల్లా, ఎంపీటీసీలు ఇస్సాక్, యూత్ లీడర్లు గిరిప్రణీత్‌రెడ్డి, సాయి నారాయణరెడ్డి, పార్టీ నాయకులు హబీబ్, సంగా వసంతరాయలు, బ్రహ్మయ్య, భూతప్ప, హమీద్, సుబ్బారావు, ఓబయ్య, దాదాపీర్, ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బి.కోడూరులో..

బి.కోడూరు : మండల కేంద్రమైన బి.కోడూరులో జెడ్పీటీసీ దావీదు, సర్పంచ్ మునిరెడ్డి, ఎంపీటీసీ రామకోటి, సింగిల్‌విండో అధ్యక్షుడు ఓ.ప్రభాకర్‌రెడ్డిల ఆధ్వర్యంలో, మేకవారిపల్లెలో మండల ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్ లక్ష్మీనరసారెడ్డి, వైస్‌ప్రెసిడెంట్ శివారెడ్డిల ఆధ్వర్యంలో, పెద్దుళ్ళపల్లెలో మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు సుబ్బిరెడ్డిల ఆధ్వర్యంలో, మున్నెల్లిలో మండల ఉపాధ్యక్షుడు ఓ.మాధవరెడ్డి, వైస్‌సర్పంచ్ వెంకటరామిరెడ్డిల ఆధ్వర్యంలో, రెడ్డివారిపల్లెలో రామలక్ష్మిరెడ్డి, భాస్కర్‌రెడ్డిల ఆధ్వర్యంలో వైఎస్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

అట్లూరు : మండల పరిధిలో మహానేత డాక్టరు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. జిల్లా పశుగణాభివృద్ధి సంఘం చైర్మన్ రొండామాధవరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ముడమాల ప్రభకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా సంయుక్త కార్యదర్శి అందూరు రామకృష్ణారెడ్డి అట్లూరు క్రాస్‌రోడ్డులోని వైఎస్సార్ విగ్రాహానికి పాలాభిషేకం చేసి నివాళులర్పించారు. అనంతరం రెడ్డిపల్లి, కొండూరు, కుంభగిరి క్రాస్‌రోడ్డులలోని విగ్రహాలకు నివాళులర్పించారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ నాయకులు పోతిరెడ్డి రెడ్డెయ్య పాల్గొన్నారు.

కలసపాడు : మండలంలోని తెల్లపాడు, రాజుపాలెం, పిడుగుపల్లె, కలసపాడు గ్రామాల్లో శనివారం వైఎస్సార్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మూడు రోడ్ల కూడలిలోని వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు అంకనగురివిరెడ్డి, సూదారామకృష్ణారెడ్డి, సుదర్శన్, నారాయణయాదవ్‌లు నివాళులర్పించారు. అనంతరం పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. రాజుపాలెంలో ఏపీ టూరిజం రాష్ట్ర డైరెక్టర్ పోకల రామకృష్ణారెడ్డి వైఎస్సార్ విగ్రహానికి ఘనంగా నివాళి అర్పించారు. సింగిల్‌విండో అధ్యక్షుడు పురుషోత్తంరెడ్డి, జేఏసీ మండల కన్వీనర్ చిత్తా రాజశేఖర్‌రెడ్డి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ సింగరయ్య లక్ష్మీకాంత్‌రెడ్డి, పులివీరారెడ్డి, కో ఆప్షన్ మెంబర్ మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

గోపవరం : మండల వ్యాప్తంగా వైఎస్సార్‌కు ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ గోపవరం మల్లికార్జునరెడ్డి, సచివాలయ కన్వీనర్ పుల్లయ్య, ఎంపీటీసీలు సరస్వతి, రాజేశ్వరి, పార్టీ నాయకులు శ్రీరాములు, మల్లేష్ పాల్గొన్నారు.

కాశినాయన : ఆనంవారిపల్లె నాలుగు రోడ్ల కూడలిలోని వైఎస్ విగ్రహానికి మండల కన్వీనర్ విశ్వనాథరెడ్డి, జెడ్పీటీసీ సత్యనారాయణరెడ్డిలు ఘనంగా నివాళులర్పించారు. నరసాపురంలో సచివాలయాల మండల కన్వీనర్ హనుమంతరెడ్డి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు వైఎస్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

మహానేతకు నివాళి

దువ్వూరు : దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి సందర్భంగా ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో దువ్వూరు సెంటర్‌లోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కూరగాయల రాముడు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి

దువ్వూరు : ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి తెలిపారు. మండలంలోని వెంకుపల్లె, ఏకోపల్లె గ్రామాల్లో శనివారం సాయంత్రం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పొందిన లబ్ధిని ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యం, మహిళల సంక్షేమానికి పెద్దపీట వేశారన్నారు. ఈ నాలుగేళ్ల పాలనలో ఇప్పటికే ప్రతి కుటుంబానికి రూ.లక్షా 50వేల నుంచి రూ.3లక్షల వరకు లబ్ధి చేకూరిందని చెప్పారు. ఏకోపల్లె గ్రామంలో కొంత మంది ప్రజలు జాతీయ రహదారిని దాటుకుని అవతలికి వెళ్లాలంటే కష్టంగా ఉందని, అండర్‌పాస్ మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. నేషనల్ హైవే అథారిటీ అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామన్నారు. రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రభుత్వ సలహాదారుడు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త శెట్టిపల్లె నాగిరెడ్డి, ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జెడ్పీటీసీ కృష్ణయ్య, సచివాలయాల కన్వీనర్ శేఖర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చిరాకి బాషా, నాయకులు వీవీ స్వామి, వీరారెడ్డి, రమణయ్య నాయుడు, కానాల విజయ, ఎంపీడీఓ జగదీశ్వరరెడ్డి, ఇన్‌చార్జి తహసీల్దార్ ఆలీఖాన్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వలంటీర్లు పాల్గొన్నారు.

ప్రతి గ్రామం నుంచి అమృత వనంకు చెంబుడు మట్టి

చాపాడు : దేశ ప్రధాని నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో ఢిల్లీలో నిర్మిస్తున్న అమృత వనంకు ప్రతి గ్రామం నుంచి చెంబుడు మట్టిని పంపించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు బీజేపీ మండల అధ్యక్షులు బొగ్గుల చంద్రశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన చాపాడులో ఇంటింటి నుంచి చెంబుడు మట్టిని సేకరించారు. ప్రతి గ్రామం నుంచి కళశంతో మట్టిని ఢిల్లీకి పంపించనున్నట్లు బీజేపీ మండల అధ్యక్షులు తెలిపారు.

ఉపాధిలో అవినీతికి తావివ్వద్దు

కాశినాయన : ఉపాధి పనుల్లో అవినీతికి తావివ్వద్దని డ్వామా అడిషనల్ పీడీ నాగరత్నమ్మ అన్నారు. శనివారం నరసాపురంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉపాధి పనులపై ఓపెన్‌ఫోరం నిర్వహించారు. ఏప్రిల్ 2022 నుంచి మార్చి 2023 వరకు దాదాపు రూ.7.80 కోట్లు ఉపాధి పనులు, రూ.6.5 కోట్లతో సచివాలయాల భవనాలను నిర్మించారు. ఈ నిధులపై సామాజిక తనిఖీ బృందం 15 గ్రామ పంచాయతీల్లో విచారణ చేపట్టి నివేదికలను తయారు చేసింది. ఈ నివేదికలను గ్రామ పంచాయతీల వారీగా సామాజిక తనిఖీ డీఆర్‌పీలు చదివి వినిపించారు. 15 గ్రామ పంచాయతీల్లో రూ.43 వేలు అవినీతి జరిగినట్లు గుర్తించి ఆ నగదును రికవరీ చేసినట్లు అడిషనల్ పీడీ తెలిపారు. కార్యక్రమంలో ఏపీడీ ఖాదర్‌బాషా, క్వాలిటీ కంట్రోల్ డీఈ విజయకుమార్, డీవీఓ యోగాంజనేయరెడ్డి, ఎస్ఆర్‌పీ లక్ష్మీనారాయణ, ఇన్‌చార్జి ఎంపీడీఓ ముజఫర్‌రహీమ్, ఏపీఓలు రాజమౌళి, మల్లేశ్వర్‌రెడ్డి, డీఆర్‌పీలు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా చూడాలి

రాజుపాళెం : ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులు, సిబ్బందిపై ఉందని ప్రత్యేక కలెక్టర్ రామమోహన్ అన్నారు. మండలంలోని కొర్రపాడు, ఏరువపాళెం, కొర్రపాడు, వెల్లాల గ్రామాల్లో శనివారం తహసీల్దార్ ఇందిరా రాణితో కలిసి ఓటర్లతో మాట్లాడి జాబితాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబితాలో మృతుల ఓట్లు ఉంటే తొలగించాలన్నారు. కార్యక్రమంలో మండల ఆర్‌ఐ అశోక్, వీఆర్‌ఓలు రఫి, వరద శేఖర్, ఎల్లారెడ్డి, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం వెల్లాల పుణ్యక్షేత్రంలోని శ్రీచెన్నకేశవ, సంజీవరాయ, భీమలింగేశ్వర స్వాములకు ప్రత్యేక కలెక్టర్ పూజలు చేశారు.